# అసమర్థుని ఆత్మాభిమానం



సురగిరి రాఘవాచార్యు

**మహాలింగేశ్వర ఫైనాన్స్ కార్పొరేషన్ వాళ్ళు గుడినీ, గుళ్ళో లింగాన్నీ మింగేసి గుట్టు చప్పుడు కాకుండా పరారయ్యారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న పథకం ప్రకారం మూటా ముల్లే సర్దేశారు.**

మొదట్లో ప్రజల్లో భలే విశ్వాసం కలిగించారు. ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు ఆఫర్ చేసారు. సభ్యుడిగా చేరిన ప్రతి పదిహేనో మనిషికీ ఓ 'బిగ్‌బెన్' గడియారం అని గంట కొట్టి చెప్పారు. పట్టి చెప్పటమేమిటి, మా ఊళ్ళోనే నెలాఖర్న ఓ మంచి రోజు చూసి ఇరవై నాలుగు గడియారాలు పంచి పెట్టారు. వెయ్యి మంది మెంబర్లు కాగానే లాటరీ ఎత్తి 'లాండ్ మాస్టర్' బహుకరిస్తామన్నారు. అదేకాక మరో పది 'విక్కీ మోపిడ్ స్కూటర్లు, ఇరవై 'సూయింగ్ మెషీన్లు, పాతిక 'ప్రెజర్ కుక్కర్లు' ముప్పై 'ఆటోమాటిక్ ఇస్త్రీపెట్టెలు, నలభై

'ఎవర్ స్టీల్ రేజర్ సెట్లూ' ఇస్తామన్నారు.

దిక్కూ మొక్కూ లేని సూరమ్మగారు, 'సూయింగ్ మెషీన్' కోసం, చాకలి చన్నప్ప 'ఎలక్ట్రిక్ ఇస్త్రీపెట్టెకోసం, కాలేజీస్టూడెంటుకామేశం'స్కూటర్'కోసం చకచకా నలుగురితోపాటూ డబ్బు కట్టేశారు. ఖర్మకాలి సూరమ్మగారికి రేజరు సెట్టూ, చాకలి చన్నప్పకు సూయింగ్ మెషీనూ, కాలేజీ స్టూడెంటు కామేశానికి ప్రెజర్ కుక్కరూ వస్తే ఏం చేస్తారో మనకు తెలియదుగాని అన్ని తరహాల వ్యక్తులను ఆకర్షించగల నేర్పు మేనేజరుకున్న మాట అక్షరాలా నిజం.

ఇన్ని బహుమతులున్నా, మీ జాతకంలో ఏదో ఇంట శని వుండి మూడో ఇంట్లోని శుక్రుణ్ని ఓ కంటితోను, పదో ఇంట్లోని బుధుణ్ని ఇంకో కంటితోనూ వీక్షించడంవల్ల ఒక్కటీ తగలకపోతే చివర్న మీ డబ్బు వడ్డీతోసహా రాజశ్రీ ఫోటో గల ఓ టేబుల్ క్యాలెండర్ కూడా ఇస్తామన్నారు! మరి ప్రజలు ఎగబడి డబ్బు కట్టారంటే వాళ్ల తప్పేముంది, చెప్పండి సార్.

ఓ శుభోదయాన అన్ని బ్రాంచీల మానేజర్లూ పలుచటి గాల్లోకి మాయమయ్యారు. డబ్బు పోగొట్టుకున్న ప్రజలు, ఆఫీసులో మిగిలిన టేబులు కుర్చీలను, తలోముక్కా ఏ నిష్పత్తిలో పంచుకున్నారవిగాని, మొగుళ్ళకు తెలీకుండా మంగళ సూత్రాలు కుదువబెట్టి డబ్బు కట్టిన మహిళలు ఓ చోట చేరి రెండో చెవికి వినరాకుండా ఏడవటంవల్ల మా వూళ్ళో మురికి కాలువలు ఎంత పొంగి పారాయనిగాని నేను చెప్పబోవడంలేదు. సదరు 'మహాలింగేశ్వర ఫైనాన్స్ కార్పొరేషన్'లో ఇంటింటా తిరిగి రోజా చందాలు వసూలు చేసే 'శంకర్రావ్'. గురించి.

ముసలి తల్లీ, పడుచు భార్యా మాత్రమే కాక రెండు'మైగాడ్‌లూ' ఉన్న తండ్రిశంకర్రావ్. (మా వూరి కుటుంబ నియంత్రణ డాక్టరుగారు నాలుగో సంతానమంటేనే మైగాడ్ అంటారు. ఆలెక్కన శంకర్రావుకు మొత్తం సంతానం అయిదన్నమాట.)

అతడి ఉద్యోగం మాట అటుంచి అప్పుకూడ పుట్టకుండా పోయింది. ఫైనాన్స్ కార్పొరేషన్ వాళ్ళమీదున్న 'కసి' మాజీ వసూలు దారుడైన శంకర్రావు మీద తీర్చుకుంటున్నారు.

ఎవరి దగ్గరికేనా అప్పుకోసం వెళితే ఎండలో నిలేసి మంచి నీళ్లివ్వకుండా (ఇంతకు ముందయితే నీడను కుర్చీలో కూర్చోబెట్టి కాఫీ ఇచ్చేవారు) 'నాకేం తెలీదు బాబోయ్' అన్నా వినకుండా ఫైనాన్స్ కార్పొరేషను వాళ్ళ పత్తా అడా తీస్తున్నారు. తన పురుష లక్షణాన్ని లేకుండా చేయడమే కాక అప్పుకూడ పుట్టకుండా చేసిన బ్రాంచి మేనేజరు గనక కనిపిస్తే చెయ్యబోయే చిత్రహింసలు శంకర్రావు బుర్రలో ఎలాంటి వున్నా

యంటే, చిత్రగుప్తుడికి సదరు థీసిస్ సబ్మిట్ చేస్తే పి. హెచ్. డి. డిగ్రీ పేచీ పెట్టకుండా ఇచ్చేస్తాడు.

*   *   *

ఉదయాన్నే లేచి ఉసూరుమంటూ భీమయ్య కిళ్లీ కొట్టు దగ్గరకు దారి తీశాడు పేపర్‌లో వాంటెడ్ కాలమ్స్ చూడ్డానికని. ఎందువల్లో భీమయ్య ఫైనాన్స్ కార్పొరేషన్‌లో మెంబరుగా చేరలేదు. రెండు మంచి మాటలు చెప్తే పేపరు చూడనిస్తాడు.

తన కందుబాటులో ఉన్న ఉద్యోగాలేవీ లేవు. తాను చేయదగిన రెంటికీ కనీసం అర్నెల్ల అనుభవం కావాలి. అనుభవం ఉంటేగాని ఉద్యోగమివ్వరు. ఉద్యోగమిస్తేగాని అనుభవం రాదు. 'గుడ్డా - కోడా?' లాంటి సమస్య ఇది అనుకున్నాడు భారంగా.

ఇంతలో కొట్టుకు కరెంటు ఆఫీసులో పనిచేసే కన్నయ్య వడివడిగా వచ్చాడు. వచ్చీ రావటంతోనే 'వాణీ పద పతురి వచ్చిందా?' అని అడిగాడు.

'ఇందాకే వచ్చింది బాబూ' భీమయ్య పసుప్పచ్చటి, పొడుగాటి పేపరొకటి బొత్తులోనుండి తీసిచ్చాడు.

'ఏమిటిది?' ఉత్సాహంగా అడిగాడు శంకర్రావు. పసుపుపచ్చ అతనికి అచ్చి వచ్చిన రంగే కాకుండా కంటికి ఎంతో నచ్చేది కూడాను. ('గవర్నమెంటువారి గోధుమ రంగు పేపర్లమీద పసుప్పచ్చ ఇంకు వాడడం' అన్న విషయంమీద దిన పత్రికలో ఎడిటర్‌కు ఉత్తరం వ్రాద్దామనుకుంటున్నాడు).

'క్రాస్ వర్డ్ పజిల్ లాంటిది' అతి తొందరగా అనేసి కన్నయ్య ప్రశ్నాపత్రం చేతికందుకోగానే ఆత్రంగా చూసే విద్యార్థిలా చెక్కపెట్టెమీద అనీ ఆనకుండా కూర్చొని సీరియస్‌గా చూస్తున్నాడు. శంకర్రావు అతని వెనుక నుంచొని నిశ్శబ్దంగా గమనించసాగాడు. పన్నెండు వాక్యాలు వరుసగా ఉన్నాయి. వాటి ప్రక్కనే రెండు గళ్లల్లో ఒకదాన్ని మించి

---

ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు సుబ్బారాయుడు, పెళ్ళయాక ఓ రెండు సంవత్సరాలకు మిత్రులతో ముచ్చటిస్తూ ఇలా చెప్పాడు___

'పెళ్ళి కాక ముందు మేము ప్రేమించుకునేప్పుడు క్రీగంట చూపులు విసిరేది మా ఆవిడ. తర్వాత పెళ్ళిపీటలమీద చిరు చిరునవ్వులెన్నో విసిరింది, పెళ్ళయిన కొత్తలో సంసార సుఖామృతాన్ని విసిరేసింది నా పైకి.'

'మరి ఇప్పుడో' అన్నాడో శ్రోత

'సోపు డబ్బాలు, పచ్చడి జాడీలూ విసురుతోంది.'

మరోటి సరిపోయేట్టున్న రెండు పదాలున్నాయి. తను సరైనదనుకున్న పదాన్నుంచి మరో దాన్ని కొట్టేస్తున్నాడు. అయిదో వాక్యం దగ్గర ఆగి, తోచక తల గోక్కుంటున్నాడు.

'పంచవర్ష ప్రణాళికలు సాధించవలసినది' —ప్రగతి/పరిణతి 'ప్రగతి'ఒక్కటేన చెప్పాడు శంకర్రావ్.

'భలే చెప్పారు మాష్టారూ' రెండో ముక్క కొట్టేశాడు. అలాగే పదకొండో వాక్యం పూర్తి చేయడానికి సాయం చేశాడు శంకర్రావ్. ప్రసన్నుడైన కన్నయ్య దేవ రహస్యం ఒకటి శంకర్రావ్ ఎడమ చెవికూడా వినకుండా కుడి చెవిని వేశాడు. కాని వాయుదేవుడు వినలేని చోటకూడ వ్రాతగాడు వినగలడు గదా!

'కన్నయ్య పనిచేసే ఆఫీసులో బిల్ కలెక్టరు ఉద్యోగ మొకటి ఖాళీగా ఉం'దన్నదే ఆ దేవ రహస్యం. 'మా ఆఫీసర్ 'ఉత్తరం దక్షిణం' అనే రెండు దిక్కుల్నే ఎరిగిన బాపతు' అన్న కన్నయ్య మాటలు కూడ వినిపించుకోకుండా పరుగెత్తాడు. మరో పది నిముషాల తర్వాత ఆఫీసరు ముందు వినయంగా నుంచుని తాను ఫలానా అని, ఫలానా ఉద్యోగ మిస్తే, ఫలానా విధంగా (తను) సేవ చేసుకోగలననీ విన్నవించాడు.

శ్రద్ధగా హియరింగ్ ఎయిడ్‌తో విన్న ఆఫీసరు ముందుగా ఎడమచెయ్యి చాచాడు "ఉత్తరం" అంటూ, అప్రయత్నంగా తనూ ఎడమ చెయ్యి చాచి "ఇటు" అన్నాడు శంకర్రావు. అతడు చూపిన వైపున్న "గుడి గోపురం" చూసి ఆఫీసర్ "ఇదేదో చెవిటి మేళంలా ఉంది" అని గొణుక్కుని "ఉత్తరమయ్యా, రెకమెండేషను ఉత్తరమేమైనా తెచ్చావా?" సీలింగ్ ఫ్యాన్ గాలిలో ఎగిరిపోయేలా అరిచాడు.


"ఓహో! ఇదన్నమాట కన్నయ్య చెప్పింది! ఇంకెవడైనా తన్నుకుపోతాడేమోనని ఆదరాబాదరాగా పరుగెత్తుకు రావడంతో ఉన్న మతే పోయింది. "నాకెవ్వరిస్తారు సార్?" వినయంగా అన్నాడు.

ఈసారి ఆఫీసరు కుడిచెయ్యి చాచి 'దక్షిణ' మనగానే (డబ్బు ఎడంచేత్తో తీసుకోకూడదట) ఏమిటో తెలిసిపోయింది.

"ఆయనే ఉంటే మంగలాయనెందు" కన్నట్టుంది. నీరసంగా చెప్పులీడ్చుకుంటూ బైటకు నడిచాడు. వెనుకనుండి ఆఫీసర్ ఇయర్ ప్లగ్ పీకేస్తూ "చెవిటి మా లోకం చెవిటి మా లోకం" అన్న గొణుగుడు వినిపించుకోకుండా

* * *

ఓ పదిరోజుల తర్వాత కూరగాయల మెట్రపోల కూలిన గోడకు చేరబడి తెగిన చెప్పు ఉంగరం రెండోసారి అరువుగా మాదిగ మల్లయ్య కుడతాడా? అని ఆలోచిస్తున్నాడు శంకర్రావు.




“నమస్కారం గురూగారూ”, ఇటు నుంచి ఎవరో పిలిచారు. వెనుదిరిగి చూచాడు. కరెంటు ఆఫీసు కన్నయ్య. మొహం ఆనందంతో మెర్క్యురీ వేపర్ లాంపులా వెలుగుతోంది. ఆత్రుతతో పెదిమలు వెలుగబోయే బార్ లైటులా వణుకుతున్నాయి.

అడక్కుండానే గడగడా చెప్పేశాడు. “ఆ రోజు మనం పూర్తిచేసిన పజిల్ జ్ఞాపకం లేదూ? అది ఒక్క తప్పుతో ఆల్ కరెక్టుగా వచ్చింది గురూ. నా వాటా నూటపాతిక రూపాయలా డెబ్భై పైసా లొచ్చింది. మీరా రెండుపదాలు చెప్పి ఉండకపోతే పోయుండేది. రండి, రండి. మీకీరోజు బ్రహ్మాండమైన విందు ఇవ్వాలని ఓమాటే వెతుకుతున్నాను”, చెయ్యి పట్టుకొని హోటలువైపు లాక్కుపోయాడు.

కడుపునిండా ‘వెరైటీ’ భోజనంతో నోటినిండా ‘వనజాక్షి’ కిళ్ళీతో, తలనిండా ‘వాణీ పద చతురి’ ఆలోచనలతో భీమయ్య కొట్టుకి చేరిన శంకర్రావ్ కన్నయ్య దగ్గర కొట్టుకొచ్చిన అప్పుతో పసుప్పచ్చటి కాగితాన్ని పోస్టుచేశాడు.

అలా మొదలయింది. అతడి జీవితంలో మరో మలుపు,

* * *

ఆ వారం కాదుగదా మరో ఏడేడు

పద్నాలుగు వారాలదాకా అడపాదడపా ఒహటీ అరా తప్ప పెద్ద మొత్తాలేవీ రాలేదు. ఇల్లు జరగడంకోసం (అంటే రోజుకొక పాతిక సెంటీమీటర్ల చొప్పున కదుల్తుందనుకునేరు) ఇల్లాలు చాటుగా గిన్నెలూ, చెంబులూ అమ్మగా వచ్చిన డబ్బులో తన వాటాకోసం పేచీ పెడు తున్నాడు. చేతి వాటు తనానికి అలవాటు పడ్డాడు. "అవసరమన్నది మానవజీవితంలో అణుబాంబుకంటే ప్రమాదకరమైనది సుమా!"

ఎంత భారతనారి అయినా ఎన్ని రోజులు సయిస్తుంది? ఓరోజు ఉండబట్ట లేక అడగనే అడిగేసింది "వచ్చేదా పాడా దానికోసం ఎందుకండీ డబ్బులిలా తగ లేస్తారు. బిండె అమ్మి బియ్యంకోసం అట్టేపెట్టిన రెండ్రూపాయలు మాయం చేశారు. రాత్రి పిల్లలకు గుప్పెడు మెతు కులు కూడ కరువైనాయి" అన్నపూర్ణ తన పేరును తల్చుకునో, పిల్లల మొహాలు జ్ఞప్తికివచ్చో ఏడుస్తోంది.

అతడిలోని తండ్రి మేల్కొన్నాడు. కాని తన దొంగతనం దొరికిపోవడం చిన్నతనంగా ఉంది. అంతకంటే చిన్న తనంగాఉంది భార్య కప్పిపెట్టుకోకుండా నిలేసి అడగడం. అవును. అవసరంకొద్దీ తీసుకొన్నాడు. అయితే మాత్రం. తాళి గట్టించుకున్నది. (విదేశాల్లోనైతే ఉంగ రాలతో ఒకర్నొకరు కట్టేసుకుంటారు) ఇన్నిమాటలనాలా? మరి కోపం రమ్మంటే రాదూ? అందుకనే "నీకేం తెలుసులేవే దాని సంగతి, ఆకలేస్తోంది, అన్నంపెట్టు" అని అరవనూ అరిచాడు.

"అన్నమట, అన్నం. సంపాయించా ల్సిన మీరు ఇంటి సంగతే పట్టించుకోరు. నేనెక్కణ్ణుంచితేను? ఏదీ అనలా పేపర్లిలా ఇవ్వండి నేనుచూస్తాను."

"ఈవిడ చూసేదీను, నేను చూపించే వాడినీనా? మహాతనే నాకంటె ఎక్కువ చదివిందని గర్వం." "ఇటివ్వండి నేను చూస్తాను" అని పెద్ద ఆ ఫీ స ర్ లా అంటుంది,

"నీ మొ హం నీ కర్థంకాదులేవే" అందామనుకున్నాడు. 'ఏం ఎందుక్కాదు?' అని యెదురు ప్రశ్నవేస్తుందని మారు మాటాడకుండా విసురుగా బైటకు నడి చాడు ఆడదాని ఆధిక్యతను సహించలేని సగటు భారతీయుడు.

డబ్బులు సంపాయించడానికీమధ్య ఇంకో పద్ధతి కనిపెట్టాడు. ఉద్యోగానికి అప్లికేషన్లనేవాడు రిజిస్ట్రేషను ఫీజులనే వాడు. కాని నిజానికి వాంటెడ్ కాలమ్స్ చూడ్డంకూడలేదు. ఇరవైనాలుగ్గంటలూ తన గది తలుపు వేసుకొని పసుప్పచ్చని పేపరు ముందేసుకొని తీవ్రంగా ఆలోచి స్తుంటాడు. ఫలితాలు చూసి గొణుక్కుం టాడు. తనకు అవసరమైతే తప్ప ఇంటా బైటా ఎవ్వరితోనూ మాట్లాడ్డంలేదు.

* * *

నూతన సంవత్సర సందర్భంగా




వాణీ వద చతురి' రెండు లక్షల ప్రత్యేక బహుమతి ప్రకటించారు. ఓ రెండు ఆధారాలు మాత్రం తనని ఇబ్బంది పెడుతున్నాయి. 'ఓనలుగుకూపన్లు' గనక పంపించగలిగితే రెండు లక్షలు! పోనీలే, తానేమంత ఆశపరుడుకాడు. బహుమతి మొత్తాన్ని ఓనలుగురు పంచుకున్నా యాభై వేలు ఈ ఒక్కసారి ప్రయత్నిస్తే? ఎప్పును, ఇదివరకులాకాకుండా ఇదే చివరి సారి. బజార్లో నడుస్తుంటే పరిచయస్థుల తీక్షణ వీక్షణాలకిహా తట్టుకోవడం కష్టమవుతూంది. అందరికీ ఏం చెబుతోందో అన్నపూర్ణ. తను జాగ్రత్తపడి పెళ్లికాగానే బి. ఎ. మానిపించెయ్యబట్టే సరిపోయింది గాని లేకపోతే "మీరింట్లో కూర్చోండి, నేనుద్యోగంచేస్తా" ననేదీపాటికి. (తనతో పాటుపాలీచేసే'స్త్రీ'కి దాదాపు సమాన హక్కులిచ్చేంత పీదవాడూకాదు, అధునాతనం పేరుతో సర్దుకుపోగలిగినంత గొప్పవాడూ కాదు; పాపం, పక్కా మధ్యతరగతి (పతినిధి.) ఈ యాభైవేలురానీ, నాతడాఖాచూపిస్తాను. అసలీపూట ఏమైనా తగలేస్తుందో లేదో?

"అన్నపూర్ణా"- గట్టిగా అరివబోయి అంతలో ఐదు రూపాయల ఒక్కర జ్ఞప్తికివచ్చి అనునయంగా పిలిచాడు.

"పిలిచారా?" తడిచేతులు కొంగుతో తుడుచుకుంటూ వచ్చింది.

"ఓ అయిదు రూపాయలున్నాయా?" అన్న భర్త ప్రశ్నకు "ఎందుకు?" అంది విర్లిప్తంగా.

ఈ మధ్య చాలా రోజులుగా ఈవిడ గారి లానే ఉంటున్నారు. తన భార్య కొత్త ఇంకెవరో పరాయివ్యక్తిలా అపిపిస్తోంది. నాతృలతోనే ఆమడదూరాన నిలబెడుతోంది. విహాంశా డబ్బివ్వకుండా ఉండడానికిదో కొత్త ఎత్తు కాబోలు.

"అధికప్రసంగం చెయ్యక, డబ్బివ్వు" వయమే అలా అనలేదు. అవసరం మనది. (పైగా ఆవిడ అధికంగా ప్రసంగించం డెక్కడ? రెండు ముక్కలేకదామాట్లాడింది) అనవసరంగా రసాభాస చేస్తే లాభంలేక పోగా పక్కింటివాళ్ళు ఉద్ధరించేవాళ్ళలా వచ్చి ఉచిత సలహాలు ఉప్పు గిన్నెనిండా ఇస్తారు. షేక్స్పియర్ ఏమన్నాడు "అడుగు, అప్పు తీసుకో లేకపోతే దొంగిలించు" అనికదా. దీన్నే అడగాలి. ఇంకెక్కడా అయిదు రూపాయలు కావు గదా గాలికెగిరిపోయే పైసలు కూడా అప్పు పుట్టదు. మళ్ళీ ఈ అవకాశం రాదు. యూ్భైవేలు.

"యాభైవేలు అన్నపూర్ణా! ఈదెబ్బతో మన కొంప నట్టేనుకో. పిల్లల పెళ్ళిళ్ళు, మనజరుగుబాటు అన్నబాధలే ఇక ఉండవు. ఎంతసులువుగా వున్నాయో చూడు".

పెళ్ళిళ్ళ 'ఎఱ' పని చేసినట్టేడుంది. నేనువ్వచ్చ పేపరు ముందేసుకొనితీక్షణంగా చూస్తోంది. ఒకొక్క వాక్యంతో ఆమె ముఖకవళికలు ఒక్కోలా మారిపోతున్నాయి. సినిమాల్లో హఠాత్తుగా 'సౌండ్ బాక్స్' చెడిపోతే తెరమీద హీరోయిన్ ఏంమాట్లాడుతుందో అర్థం చేసుకోవల్సిన పరిస్థితిలావుంది.

"ఇదేమిటండీ, ఇలా వ్రాసారు? వీరికి వాడుకోరుకునేది 'తాడు'. 'తోడు' కాదు," విస్మయంగా నామొహాన్నీ పేపర్నీ మార్చి మార్చి చూస్తోంది.

ఇదిగో, ఇదే దీంతోవచ్చిన చిక్కు. జీవితాలన్నీ చదివేసిన దానిలా 'తాడ'ట తాడు. "కాదు తోడే" అసహనంగాఅన్నాడు. కాని నామాటేం వింటున్నట్టులేదు. మళ్ళీ ఏకాగ్రతగా పేపరు చూస్తోంది.

"ఛీ ఛీ, 'పరాజితుడైన ఆత్మాభిమాని' ఎక్కడయినా 'సానుభూతి' ఆశిస్తాడా? 'మరణం' సరైనపదం".

ఇది దబ్బివ్వడం మాట అటుంచి, ఈ పోటీకిపంపడం శుద్ధనిష్ప్రయోజనం అని తేల్చి నా ఉత్సాహాన్ని కాస్తా ఊరేగించే టట్టుంది. ఇహ లాభంలేదు. 'షేక్స్పియర్, షోమిది లెట్'. మళ్ళీ పేపర్లోతలదూర్చింది. ఇప్పుడే కదిలేలాలేదు. వంటింట్లో ప్రయత్నిద్దాం.

ఈ మధ్య వంటింట్లో 'పిల్లి వచ్చె ఎలుకా భద్రం' ఆట చోటుచేసుకుంది. దాచిన చోట దాచకుండా దాస్తోంది. పరిశ్రమ ఫలించింది.

'మనీ' కాముగానీ వంటింట్లో చప్పుడు కాకుండావెతకటంలో 'మసి' మాత్రం అంటింది. తుడుచుకోటానికి మూలనున్న

మసిగుడ్డతీసాను. అందులోనుండి నాలుగు అయిదులు బయటపడ్డాయి. గూఢాచార్లు అతిముఖ్యమైన పేపర్లు చెత్తపేపర్ల బుట్టల్లో దాస్తారట. దీనితెలివి రోజు రోజుకు మితి మీరిపోతోంది. అయినా ఇన్నిడబ్బు లెక్కడివో? ఆలోచన్లు మరోవైపు దారి తీస్తున్నాయి. నిన్న ఇదీ, పక్కింటి రామూ "రాగి బాయిలర్" బయటకి పడుతున్నారు. (మీఆలోచన్లు ఇంకోవైపు దారి తీసిఉంటే నేనేం చెయ్యను. ఆమె సాక్షాత్తూ అన్నపూర్ణేమరి.) ఇంకా నయం స్త్రీలు కోరుకునేది అన్న వాక్యానికి "సౌందర్యం" అని రాద్దామనుకుంటున్నాను. "సంతోషం" అన్నపదమే సరైనది. "శాంక్యూ అన్నపూర్ణా" ఓ అయిదు జేబులో పెట్టుకుని మిగిలింది వదిలేశాను. (ఆడదాని సొమ్ము అవసరంకంటె ఎక్కువెందుకు మరి?) ఇంకొకరి సొల్యూషన్ ముందు చేరకమునుపే త్వరగా పంపించెయ్యాలి. అదృష్టం బాగుంటే యాభై వేలేం ఖర్మ లక్షే రావచ్చు. త్వరగా వెళితే సరి.

* * *

మరో వారం రోజులవరకూ శంకరరావ్ కంటికి కునుకేలేదు. తప్పి జారి నిద్రపోయినా "టెక్నీ కలర్" కలలు కంటున్నాడు. రంగురంగులనోట్లు. మధ్య మధ్యన పసుపుపచ్చని కాగితం కనిపిస్తోంది. కాసేపటికి ఏదో బ్యాంక్ చెక్‌గా మారిపోతుంది. ఉండుండి "బ్లాక్ అండ్ వైట్"లో పిల్లలు "కోరస్"గా "ఆకలి


డా॥ పి. కుమారస్వామి దేవర

ట్రావెలర్స్ బంగళారోడ్. ఫోన్; 551. తెనాలి (ఎ. పి)

బ్రాంచి: 9-D. శివాజీ స్ట్రీట్. మద్రాసు-17

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్తప్రయోగం, అంగము చిన్నదగుట

సంభోగకాలమందు అకస్మాత్తుగా కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోసుతో ఎన్నడూ కనివిని ఎరుగనంత వీర్య స్తంభనశక్తి హామీనిచ్చును అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది.



(స్త్రీలకు) ఉబ్బసము, (దమ్ము) బోదకాళ్ళు, కుష్టు, బొల్లి చర్మవ్యాధులు కీళ్ళనొప్పి, నెప్పుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.

ఆకలి” అని అరుస్తున్నారు. అన్నపూర్ణ పక్కింటి రామూ సాయంతో బాయిలర్ బయటకు చేరవేస్తోంది. అదే నిర్లిప్తత. ఆ మొహం చూస్తేనే మెలకువ వస్తోంది.

• • •

ఈ రోజే ఫలితాలు ప్రకటించేది. ఆదరాబాదరా మొహం కడుక్కొని రిజల్ట్స్ ఈ రోజేకదా వచ్చేది?” అన్న, భార్యామణి ప్రశ్నకు జవాబివ్వకుండా కాఫీకూడా తాగకుండా కొట్టుచేరాడు. తీరా చూస్తే ఏముంది? పోయింది. సర్వనాశనమయింది! ఒకటీ, రెండూకాదు. మూడు తప్పులతో పోయింది, కనీసం అయిదు రూపాయలుకూడా తిరిగిరావు.

“పిరికివాడు కోరుకునేది”, “తాడే” తోడు కాదు. పరాజితుడైన ఆత్మాభిమానిఆశించేది “మరణం” సానుభూతికాదు. అన్నపూర్ణ చెప్పిందే కరెక్టు. అన్నపూర్ణకు మళ్లీ మొహం చూపించడమా? ఉహూ. ఆమె చెప్పినవే కరెక్టు. కాళ్ళు నొచ్చేదాకా రైలు దారంట నడిచాడు. అబ్బ. ఇక నడవలేను. విశ్రాంతి కావాలి. శాశ్వత విశ్రాంతి. ఒక బద్దీపై తల మరో బద్దీపై కాళ్లూఉంచి విశ్రాంతిగా పడుకున్నాడు. ఆత్మాభిమాని ఆశించేది “మరణం”, సానుభూతికాదు.

అయిదునిమిషాలు తర్వాతే రావాల్సిన రైలు అరగంటైనా రాలేదు. అరనిముషం చాలదూ చపలమైన మనస్సు మారేందుకు మళ్లీ రైలు పట్టాలవెంట వెనక్కి నడిచాడు. స్టేషన్‌లో పసుపు పచ్చటి “జై ఆంధ్రా’ పతాకాలెగురుతున్నాయి, రైలు గనుకవస్తే ఆపేయడానికి. కాని ముందు స్టేషన్‌లోని గుంపు వీళ్ళకా అదృష్టం కలగనిచ్చినట్టులేదు. మెల్లగా ఇంటిదారి పట్టాడు “సానుభూతి”కోసం.

• • •

వెళ్ళగానే అన్నపూర్ణకేం చెబితే బాగుంటుంది? “నాకు ఉద్యోగంవచ్చింది తెల్సా?” అని ఈ సంభాషణ దాటేస్తే? కానీ రేపెట్లా? “నువ్వు చెప్పిందే కరెక్టన్నపూర్ణా” అని పొగిడితే? ఉహూ, తన వల్లకాదు.


కాని ఇల్లుచేరిన శంకర్రావ్ ఏ సంభాషణా మొదలు పెట్టాల్సిన అవసరం రాలేదు. దేదీప్యమానంగా వెలిగిపోతున్న మొహంతో అన్నపూర్ణ ఎదురొచ్చింది. తనే సంభాషణ మొదలు పెట్టింది.

“మీకు టెలిగ్రాం వచ్చింది. లక్ష రూపాయలు బహుమానం.చెక్కు వెంటనే పంపుతున్నామన్నారు’ టెలిగ్రాం చేతికిచ్చింది. ఆత్రంగా లాక్కొని చూశాడు. తన అడ్రస్సే, సందేహంలేదు. కాని, ఇదెలా సాధ్యం? తన నాలుగు ఫారాల్లోనూ శుభ్రంగా తప్పులున్నాయి. ఆ మాటే అన్నాడు అన్నపూర్ణతో.

మెల్లగా బయటపెట్టింది అన్నపూర్ణ.

“మీ పేర నేనే ఓఫారం పంపాను. మీరేమంటారోనని ఇన్నాళ్లూ చెప్పలేదు.”

అన్నపూర్ణ సాధించింది. తానిన్నాళ్లుగా సాధించలేనిది తనకందించి ఎక్కువచదివిన



తన భార్య సాధించింది. తను తప్పుగా రాసిన "సానుభూతి", "తోడు" అన్న పదాలు ఓ ఆడది సరిగా రాసింది. తన "తోడు" ఇస్తున్న ఈ "సానుభూతి"ని భరించలేడు.

"మళ్లీ ఎక్కడికండీ ఎండలో? పోనీ ఎలాగూ వెళ్తున్నారు. పిల్లలెవరూ ఇంట్లోలేరు. వెంకటేశ్వరస్వామికి ఒక టెంకాయ తెచ్చిపెట్టరూ? ఇంట్లో సరుకులు కూడా నిండుకున్నాయి. బియ్యం, బెల్లం" అన్నపూర్ణ లిస్ట్ ఇంకా పూర్తికాలేదు. "సంపాయించుకున్నావుగా లక్ష! తెప్పం మరో" కసిగా బయటకు నడిచాడు.

ఎటు పోవాలి? ఎటైనా పోవచ్చు లక్ష లక్ష మార్గాలు. అబ్బ ఎంతమందున్నారో లక్షమందుంటారు. ఆకలేస్తుంది. "ఏయ్ సర్వర్! లక్ష ఇడ్లీ సాంబారు. తర్వాత వో ఆరు లక్ష వడా చట్నీ...."

అలా చూస్తావేం. లక్షసార్లు చెప్పాలా? ఛీ, మొద్దులా కదలడు. ఇదికాకపోతే ఇంకో లక్ష హోటళ్ళు.

ఒకటే 'హాయ్' 'హాయ్' లక్ష లారీ హారన్లు. నా ఇష్టమొచ్చినట్టు నడుస్తాను. లక్ష హారన్లల్లో ఇదొకటి. వాళ్ళే తప్పుకుపోతారు. లక్ష రోడ్లున్నాయి.

కాని ఉన్న ఒక్కరోడ్డుమీదే, రెండూ కలిసి 'ఒకలక్ష' చేసే కారూ లారీ, తాగినట్టు నడుస్తున్న శంకర్రావును గుద్దుకొన్నాయి. అతడి మెదడులో లక్ష మెరుపులు మెరిసాయి. బహుశా రాత్రి అయి ఉంటే, ఆకాశంలోని లక్ష నక్షత్రాలలో ఓ నక్షత్రం రాలడం మీరు గమనించిఉందురు